# ఎన్.టి.ఆర్. జిల్లా పోలీస్ కమిషనర్ వారి కార్యాలయము, విజయవాడ.

పత్రికా ప్రకటన. తేదీ.24.09.2025.

**దసరా శరన్నవరాత్రి మహోత్సవాల బంధోబస్త్ ను నిరంతరం కమాండ్ కంట్రోల్ రూం నుండి పర్యవేక్షిస్తూ బందోబస్త్ సిబ్బందిని అప్రమత్తం చేస్తున్న పోలీస్ కమీషనర్ శ్రీ ఎస్.వి.రాజ శేఖర బాబు ఐ.పి.ఎస్.గారు**

కమాండ్ కంట్రోల్ నుండి సి.సి.కెమెరాల ద్వారా సమస్యను గుర్తించిన వెంటనే అక్కడకు వెళ్లి సమస్యను క్లియర్ చేసిన నగర పోలీస్ కమిషనర్ గారు.

శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి వార్ల దసరా శరన్నవరాత్రి మహోత్సవాలను పురస్కరించుకొని అమ్మవారి ధర్శనంలో సామాన్య భక్తులకే పెద్దపీట వేయడమే లక్ష్యంగా చేసుకుని నగర పోలీస్ కమీషనర్ శ్రీ ఎస్.వి.రాజ శేఖర బాబు ఐ.పి.ఎస్., గారు అన్ని శాఖలను సమన్వయం చేసుకుని ఆధునిక టెక్నాలజీని ఉపయోగించుకుని పటిష్ఠమైన పోలీసు బందోబస్త్ ఏర్పాటు చేయడం జరిగింది.

నగర పోలీసు కమిషనర్ శ్రీ ఎస్.వి.రాజ శేఖర బాబు ఐ.పి.ఎస్ గారు ఉత్సవాలు మొదలైన మొదటి రోజు నుండి డ్రోన్, సి.సి.కెమెరాల ద్వారా కామాండ్ కంట్రోల్ నుండి పర్యవేక్షిస్తూ సిబ్బందిని అప్రమత్తం చేస్తూ తగు ఆదేశాలను జారిచేయడం జరుగుతుంది.

ఈ నేపథ్యంలో ఈ రోజు టోల్ గేట్ వద్ద వాహనాలు ఎక్కువగా ఆగి ఉండటాన్ని గమనించిన పోలీస్ కమీషనర్ గారు వెంటనే అక్కడకు వెళ్లి ఆ సమస్యను సామరస్యంగా పరిష్కరించడం జరిగింది.

అనంతరం ఘాట్ రోడ్డు వద్ద ఉన్న డ్యూటీ పోయింట్ ని పరిశీలించి సిబ్బందిని భక్తులపట్ల మర్యాదగా వ్యవహరిస్తూ, సంయమనం పాటిస్తూ విధులు నిర్వహించాలని, ఎక్కడా ఎటువంటి అవంచనీయ సంఘటనలు జరగకుండా అప్రమత్తంగా వ్యవహరిస్తూ బందోబస్త్ విధులు నిర్వహించాలని అధికారులకు సిబ్బందికి పలు సూచనలు చేశారు.

ఈ క్రమంలో క్యులైన్లలో వేచి ఉన్న భక్తులతో మాట్లాడి ఏమైనా ఇబ్బంది పడితే వెంటనే మీ దగ్గర లోని క్యూ ఆర్ కోడ్ స్కాన్ చేసి మీ అభిప్రాయాన్ని తెలిజేయాలి అని ఆ సమస్యను కమాండ్ కంట్రోల్ నందు పరిశీలించి సంబంధిత అధికారుల ద్వారా ఆ ఇబ్బందులపై త్వరితగతిన చర్యలు చెప్పట్టడం జరుగుతుంది అన్నారు.

* * *